నాసిరకం వస్తువులు.. అధిక ధరలకు విక్రయం

● ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తి అరెస్ట్ ● వివరాలు వెల్లడించిన డీఎస్పీ

మిర్యాలగూడ, మార్చి 10 : నాసిరకం వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తూ మోసం చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ రాజశేఖర్‌రాజు తెలిపారు. అతడి వద్ద నుంచి రూ.8.40లక్షల విలువైన స్కూటర్లు, బైక్‌లు, వాషింగ్ మిషన్లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. సోమవారం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. హన్మకొండకు చెందిన మోటపోతుల వెంకటేశ్ మిర్యాలగూడలో ఇతేరియల్ ఎంపైర్ మల్టీలెవల్ మార్కెటింగ్ కంపెనీని ఏర్పాటు చేసి నాసిరకమైన స్కూటీలు, బైక్‌లు, గృహ వినియోగ వస్తువులను చైన్ సిస్టం ద్వారా విక్రయిస్తున్నాడు. తక్కువ ధరకు వస్తున్న స్కూటీలు, బైక్‌లు గృహ వినియోగ వస్తువులను అధిక ధరలకు విక్రయించి ప్రజలను మోసం చేస్తున్నాడని పట్టణానికి చెందిన బొంగరాల సంజీవ్ వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు ఇతేరియల్ ఎంపైర్ కంపెనీ పేరుతో మాగ్నటిక్ థెరపీ ప్రోడక్ట్స్, గృహ వినియోగ వస్తువులను తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తేలింది. ఎలక్ట్రిక్ స్కూటీలను రూ.44వేలకు కొనుగోలు చేసి వినియోగదారులకు రూ.80వేలకు అమ్ముతున్నాడు. వాషింగ్ మిషన్లను రూ.17వేలకు తీసుకొచ్చి రూ.24వేలకు విక్రయిస్తున్నాడు. మాయమాటలతో వినియోగదారులను మచ్చిక చేసుకొని ఎక్కువ లాభాలు వస్తాయంటూ తన కంపెనీలో 600 మందిని చేర్చుకున్నాడు. ఒక్కొక్కరి నుంచి రూ.16,500 తీసుకొని ఐడీలు క్రియేట్ చేస్తూ మోసం చేస్తున్నట్లు పోలీసుల విచారణలో నిందితుడు ఒప్పుకున్నాడు. ఇతని చేతిలో మోసపోయిన బాధితులు ఉంటే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని డీఎస్పీ కోరారు. సమావేశంలో సీఐ నాగార్జున, ఎస్ఐలు సైదిరెడ్డి, శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

రాములు కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ

నార్కట్‌పల్లి, మార్చి 10 : మండలంలోని చిన్ననారాయణపురం గ్రామానికి చెందిన కర్నాటి రాములు అనారోగ్యంతో సోమవాం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ ఎమ్మెలే చిరుమర్తి లింగయ్య గ్రామానికి వెళ్లి రాములు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మండలంలోని ఏపీ లింగోటం గ్రామంలో నిర్వహించిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి. నల్లగొండ
బ్రాంచి: త్రిపురారం

స్థిరాస్తి (వ్యవసాయ భూములు) బహిరంగ వేలము ప్రకటన

తెలంగాణ సహకార సంఘములు రూల్-5ఇ ప్రకారము

ఇందు మూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా! నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి. బ్రాంచి త్రిపురారం నుండి దీర్ఘకాలిక అప్పు పొంది అట్టి అప్పు బాపతు వాయిదా మీరిన చెల్లించని కిస్తులు రాబట్టుకొనుటకు ఈ క్రింది బకాయిదారునకు సంబంధించిన నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి. బ్రాంచి త్రిపురారంనకు తాకట్టు పెట్టబడిన స్థిరాస్తి (భూమి) బహిరంగ వేలం ద్వారా విక్రయించబడును. వేలము వేయబడు భూముల వివరములు, తేది మరియు ప్రదేశము ఈ క్రింద తెలుపబడినది. వేలములో పాల్గొను వ్యక్తులకు వేలము నియమ నిబంధనలకు కట్టుబడి వేలములో పాల్గొనవచ్చును.

క్ర.సం	బకాయిదారుని పేరు మరియు తండ్రి పేరు	సర్వే నెంబర్	విస్తీర్ణం ఎ.గు	భూమి ఉన్న శివారు గ్రామం	వేలం వేయు తేది & సమయం	వేలం వేయు ప్రదేశము
1	వాంకుదోత మంగ్తా, తండ్రి: పచ్చ, గ్రా॥ దుబ్బతండ, మం॥త్రిపురారం (EP No.49/2021)	86/8 88/4	1-0000 1-0000	గ్రా॥ రాగదప	తేది: 12-03-2025 మ॥3-00 గం॥లకు	గ్రామ పంచాయతి కార్యాలయము గ్రా॥మాటూర్ మం॥ త్రిపురారం
		మొత్తం	2-0000			

వేలము నియమ నిబంధనలు

1. వేలము వేయబడు భూములు బ్యాంకు వారికి తాకట్టు పెట్టబడినందున జప్తు చేయబడి వేలము వేయబడుచున్నది.
2. వేలములో పాల్గొను వ్యక్తి వేలమునకు ముందుగా రూ॥25,000/- (అక్షరాల రూపాయలు ఇరువది ఐదువేలు) డిపాజిట్ (ఇ.ఎం.డి) సేల్ ఆఫీసర్ వద్ద డిపాజిట్ చేసి వేలములో పాల్గొనవచ్చును.
3. వేలము సరైన ధర వచ్చినట్లు భావించిన వేలము అత్యధిక పాటదారుని పేరున వేలము ఖరారు చేయబడును.
4. అత్యధిక పాటదారు వేలము విలువ 15% వేలము ముగిసిన వెంటనే చెల్లించవలయును. మిగతా 85% మరియు స్టాంపు డ్యూటీ ఫౌండేజి చార్జీలను కూడా వేలము తేది నుండి (15) దినములలోగా పూర్తిగా చెల్లించవలయును. లేనిచో చెల్లించిన సొమ్ము తిరిగి ఇవ్వబడదు. జప్తు చేసుకోబడును.
5. ఎట్టి పరిస్థితిలో కూడా (15) దినములకు మించి సమయం ఇవ్వబడదు.
6. వేలములో ఒక వ్యక్తికి మించి పాల్గొనదలచినచో అట్టి వ్యక్తులు ఉమ్మడిగా వేలములో పాల్గొనుచున్నట్లు అందరి తరపునొక వ్యక్తికి అధికారమిస్తూ అఫిడవిట్ ఇవ్వవలయును. అట్టి అఫిడవిట్ రూ॥50/-ల స్టాంపు పేపరుపై ఇవ్వాలి.
7. వేలములో పాల్గొను వ్యక్తులు వేలము నియమ నిబంధనలకు కట్టుబడి ఉన్నట్లు వేలమునకు ముందు నిర్ణీత ఫారంలో అంగీకారం ఇవ్వవలయును.
8. వేలములో పాల్గొను వ్యక్తులు ప్రకటించబడిన భూములను స్వయముగా సందర్శించి, తృప్తిపడి అన్ని విషయములు తెలుసుకొని వేలములో పాల్గొనునట్లుగా భావించబడును.
9. సదరు భూములకు రహదారుల విషయములో ఏ విధమైన హామీలు బ్యాంకు తరుపున ఉండవు. స్థానికంగా ఉన్న వనరులే అంతిమం.
10. కొనుగోలుదారుడు పూర్తి డబ్బు చెల్లించి భూమి మార్చిడి చేసుకొను వరకు అట్టి భూమిపై ఏ విధమైన హక్కు ఉండదు.
11. వేలము చేయబడు భూమి విషయములో ఏ విధమైన అభ్యంతరములు వచ్చినను అవి పరిష్కరించు ఉత్తర్వులు జారీ చేసిన పిదప వేలము ఖరారు చేయబడును.
12. వేలము చేయబడు భూములు ఏక మొత్తముగా గాని విడివిడిగా గాని విక్రయించుటకు సేల్ ఆఫీసర్‌కు పూర్తిఅధికారం కలదు. ఎట్టి కారణములు చూపకుండగా వేలము వాయిదా వేయుటకు గాని రద్దు చేయుటకు గాని అధికారం కలదు. (JR/OSD, N.D.C.C. Bank Ltd. Nalgonda ఉత్తర్వుల ప్రకారం).
13. ఇతర వివరములకు సేల్ ఆఫీసర్ గారిని గాని, డిప్యూటీ రిజిస్ట్రార్/ఓ.ఎస్.డి. గారిని గాని సంప్రదించవచ్చును.

సేల్ ఆఫీసర్, యన్.డి.సి.సి. బ్యాంకు లి. నల్లగొండ
బ్రాంచి: త్రిపురారం
Manager: Cell No.9912344250, Field Officer: Cell No.8096949799

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)
అస్సెట్ రికవరీ శాఖ
249/3RT, మొదటి అంతస్తు, S.R.నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500038

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్,2002లోని రూల్ 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు (లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకొనుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా'' మరియు ''అక్కడ ఏమున్నదో అదే''** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా దిగువ తెలియజేయబడినవి:

రుణగ్రహీత మరియు తనఖాదారు పేరు మరియు చిరునామా: శ్రీమతి నర్సింగోజు వీనజ భర్త అబ్బనపూరి నాగేంద్ర చారి, చిరునామా-1: ఇం.నెం.278/3, సర్వే నెం.75, వార్డ్ నెం.7, బ్లాక్ నెం.7, రోడ్ నెం.1, చైతన్య నగర్, మిర్యాలగూడ పోస్ట్ మరియు మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508207, **చిరునామా-2:** ఇం.నెం.1-55, చింతపల్లి, మిర్యాలగూడ పోస్ట్ మరియు మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508207, **సహ-దరఖాస్తుదారు మరియు తనఖాదారు: శ్రీ అబ్బనపూరి నాగేంద్ర చారి తండ్రి బిక్షయ్య అబ్బనపూరి, చిరునామా-1:** ఇం.నెం.278/3, సర్వే నెం.75, వార్డ్ నెం.7, బ్లాక్ నెం.7, రోడ్ నెం.1, చైతన్య నగర్, మిర్యాలగూడ పోస్ట్ మరియు మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508207, **చిరునామా-2:** ఇం.నెం.1-55, చింతపల్లి, మిర్యాలగూడ పోస్ట్ మరియు మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508207.

బకాయి మొత్తం: **31.12.2024 నాటికి రూ. 38,17,261/- మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.**

విక్రయించబడు స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ శ్రీమతి నర్సింగోజు వీనజ భర్త అబ్బనపూరి నాగేంద్ర చారి మరియు **శ్రీ అబ్బనపూరి నాగేంద్ర చారి తండ్రి బిక్షయ్య అబ్బనపూరి**కి చెందిన, చైతన్య నగర్, మిర్యాలగూడ టౌన్, మిర్యాలగూడ మండలం మరియు మున్సిపాలిటీ, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508207 వద్ద గల సర్వే నెం.75, వార్డ్ నెం.1, బ్లాక్ నెం.7లో, 111 చ.గజాలు విస్తీర్ణం, ఇం.నెం.7-278/3తో కొత్తగా నిర్మించబడిన నివాస ఇలు యావత్తు, సరిహద్దులు: తూర్పు: మంగ నర్సింహ ఇల్లు, పడమర: 24' అ.వెడల్పు రోడ్, ఉత్తరం: ఏకుల రామలక్ష్మి ఇల్లు, దక్షిణం: మరిగంటి పద్మశ్రీ ఇల్లు.

రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.3702/2019, తేది: 10-04-2019, ఎస్ఆర్ఓ మిర్యాలగూడ.

సైట్ విస్తీర్ణం: 111 చ.గజాలు — **రోడ్ వెడల్పు ఏరియా: 8.30 చ.గజాలు.**
నికర ప్లాట్ విస్తీర్ణం: 102.70 చ.గజాలు — **గూగుల్ కో-ఆర్డినేట్స్ : 16.883678, 79.568184**

రిజర్వు ధర: రూ. 31,43,000/- **బయానా: రూ. 3,14,300/-** **బిడ్ పెంపుదల: రూ. 31,430/-**

ఇ-వేలం తేది & సమయం: 27-03-2025న మ. 12.00 గం. నుండి సా. 5.00 గం.వరకు
(10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో) ఇ-వేలం వెబ్‌సైట్ : https://baanknet.com

బయానా దాఖలు కొరకు ఆఖరి తేది ఇ-వేలం సమయం ముగింపులోగా బయానాను డిపాజిట్ చేయవలెను మరియు ఆస్తి ఐడితో బయానా మొత్తాన్ని మ్యాప్/లింక్ చేయవలెను. ఏదేని సాంకేతిక సమస్యలను నివారించుటకు ముందుగానే ఆస్తి ఐడితో బయానా మొత్తాన్ని మ్యాప్/లింక్ చేయవలెను.

మొబైల్ నెం. మరియు చెల్లుబాటు ఇమెయిల్ ఐడిని ఉపయోగించి **https://baanknet.com** నమోదు అవ్వండి. రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు **https://baanknet.com** హోమ్ పేజ్‌లో ఏర్పాటుచేసిన బయ్యర్ మ్యానువల్ లింక్‌ను దర్శించండి. విచారణల కొరకు సంప్రదించవల్సిన నెంబర్: 8291220220, ఇమెయిల్ ఐడి: support.baanknet@psballiance.com. బిడ్డర్లు వారి బిడ్లను దాఖలు మరియు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనే ముందు వేలం అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://www.unionbankofindia.co.in/ auction-property/view-auction-property.aspx** మరియు **www.unionbankofindia.co.in** టెండర్స్ చూడగలరు. గెలుపొందిన బిడ్డరు ఇ-బిడ్డింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత ఇమెయిల్ ద్వారా తెలియజేయబడతారు. కాగోరు బిడ్డర్లు సంప్రదించండి: అధీకృత అధికారులు, 249/3RT, 1వ అంతస్తు, మెయిన్‌రోడ్, ఎస్ఆర్‌నగర్, హైదరాబాద్-500038, తెలంగాణ. **మొబైల్ నెం.9987321173/8919686432.**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

తేది: 07-03-2025, ప్రదేశం: హైదరాబాద్ — **అధీకృత అధికారి,**
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ శాఖ.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★శ్రీశైలం హైవే 4th సిటీ, ఫ్యూచర్ సిటీ, మహేశ్వరంలో రూ. 5,000/-లకే గజం ఫాంల్యాండ్... ఇప్పుడు అతి చిన్న పెట్టుబడి, రేపు ఊహించని రాబడి... Cont: 8008091512.
NT-337316

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777630	చౌటుప్పల్ : 9182777638

విద్యార్థినులు చదువుపై దృష్టి సారించాలి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీని ప్రారంభిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, మార్చి10: విద్యార్థినులు చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో ఎస్‌బీఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలికలకు సైకిళ్ల పంపిణీ నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. పేద విద్యార్థినులకు ఎస్‌బీఐ ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. అనంతరం స్వయం ఉపాధి నిమిత్తం ఆర్థిక సాయం కోసం ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న నకిరేకల్‌కు చెందిన సరితకు రూ.1.90 లక్షల విలువైన పేపర్‌ప్లేట్ల యూనిట్‌ను పీఎంఈజీపీ కింద కలెక్టర్ అందించారు. అయిటిపాముల బ్యాంక్ ద్వారా రైతులు వెంకన్న, మణెమ్మకు రూ.50 లక్షల విలువైన హార్వెస్టర్లను పంపిణీ చేశారు. 8 స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద రూ.50 లక్షల విలువైన చెక్కులను బీసీ, మైనార్టీ విద్యార్థినులకు శానిటరీ న్యాప్‌కిన్స్‌ను అందించారు. కార్యక్రమంలో డీజీఎం వినోద్‌కుమార్ సిన్హా ఆర్ఎం అలీమొద్దిన్, ఆంజనేయులు, శ్రామిక్ శారాద, అరుంధతి పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించాలి

నల్లగొండ, మార్చి 10: ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. సోమవారం ఆమె ప్రజావాణిలో పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. సుమారు 100 మంది ఫిర్యాదు దారులు రాగా వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయా శాఖల అధికారులతో మాట్లాడుతూ ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ప్రత్యేక కలెక్టర్ నటరాజ్, డీఆర్వో అశోక్‌రెడ్డి, జీఎమ్ కోటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ప్రియుడు వేరే పెండ్లి చేసుకుంటున్నాడని.. యువతి ఆత్మహత్య

మర్రిగూడ,మార్చి 10 : ప్రేమించిన వ్యక్తి తనను కాదని వేరే అమ్మాయితో పెండ్లి చేసుకుంటున్నాడని తెలిసి మనస్తాపానికి గురైన యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సోమవారం మండలంలోని దామెరభీమనపల్లిలో చోటు చేసుకుంది. ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రాజగోని రజిత(21) అదే గ్రామానికి చెందిన జి.నవీన్ కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. అయితే నవీన్ రజితను కాదని తల్లీదండ్రులు కుదిర్చిన పెండ్లి సంబంధానికి ఒప్పుకున్నాడు. దాంతో మనస్తాపానికి గురైన రజిత సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ మేరకు రజిత తండ్రి నర్సింహ ఫిర్యాదు మేరకు నవీన్ తల్లిదండ్రులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యం పట్టివేత

చందంపేట(నేరేడుగొమ్ము), మార్చి 10 : నేరేడుగొమ్ము మండల కేంద్రంలోని ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు సివిల్ సప్లయ్ డిప్యూటీ తాసీల్దార్ హనుమంతు శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. నేరేడుగొమ్ముకు చెందిన ఆకుతోట దశరథ తన ఇంట్లో 31 సంచుల్లో సుమారు 10.5 క్వింటాళ్ల బియ్యాన్ని నిల్వ ఉంచగా పట్టుకున్నారు. అదే గ్రామానికి చెందిన శీల లక్ష్మమ్మ ఇంట్లో సుమారు 10.5 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం నిల్వ ఉంచగా స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఎమ్మార్సీ భవనంలో అటెండర్ పోస్టుకు దరఖాస్తులు

మాడ్గులపల్లి, మార్చి 10: మండలంలో కొత్తగా ఏర్పాటైన ఎమ్మార్సీ భవనంలో అటెండర్ పోస్టుకు కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేసేందుకు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈ ఓ వెంకటమ్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాడ్గులపల్లి మండలానికి చెంది న వారై ఉండి, పదవ తరగతి ఉత్తీర్ణుడైన 18 నుంచి 45 సంవత్సరాలలోపు వారు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తిగల వారు తమ బయోడేటాతో ఆధార్‌కార్డు జిరాక్స్, టెన్త్ మెమో, పాస్ ఫొటో జతచేసి ఈ నెల 12 నుంచి 15వ తేదీలోపు స్థానిక మండల వనరుల కేంద్రంలో అందించాలని సూచించారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

నల్లగొండ సిటీ, మార్చి 10: పట్టణంలో 11 కేవీ విద్యుత్ లైన్ల మరమ్మతులు చేపడుతున్న నేపథ్యంలో మంగళవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఫారెస్ట్ ఆఫీస్‌రోడ్డు, మిర్యాలగూడ రోడ్డు, శివాలయం ఏరియాలో విద్యు త్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

షాపుల కేటాయింపునకు టెండర్లు వాయిదా

నల్లగొండ సిటీ మార్చి 10 : కనగల్ మండలం దర్వేశిపురం ఆలయం వద్ద పలు దుకాణాల కేటాయింపునకు సోమవారం నిర్వహించిన టెండర్లు వాయిదా పడ్డాయి. దుకాణాదారులకు సరైన ధర రాక పోవడంతో వాయిదా వేసినట్లు ఆలయ ఈఓ జయరామయ్య తెలిపారు. ఆదలయం వద్ద తలనీలాల సేకరణ, కొబ్బరి చిప్పల సేకరణ, వాహనాలకు బొట్లు, చీరలు, ఒడిబియ్యం సేకరణ కోసం టెండర్లు నిర్వహించామని, సరైన టెండర్లు రానందున వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. మళ్లీ నిర్వహించే తేదీని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అత్యుత్తమ విద్య

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ ఘన్‌శ్యాం

హాలియా, మార్చి 10 : హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అత్యుత్తమ విద్య అందిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన్‌శ్యాం అన్నారు. సోమవారం కళాశాల ఆవరణలో అధ్యాపకులతో కలిసి డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల కోసం రూపొందించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుకునే ఇతర ప్రాంత విద్యార్థులకు హాస్టల్ వసతి కూడ ఉందని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ యాదగిరి, అధ్యాపకులు పాల్గొన్నారు.

పంటలు ఎండిన రైతులకు పరిహారం చెల్లించాలి

● రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ శ్రీశైలం

చండూరు, మార్చి 10: సాగునీరందక పంటలు ఎండిన రైతులకు ప్రభుత్వం ఎకరానికి రూ.30వేల పరిహారం చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని నేర్మట గ్రామంలో ఎండిన వరి పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎకరానికి రూ.20వేలు ఖర్చు చేసి ఆరుగాలం కష్టపడి సాగుచేసిన పంటలు ఎండిపోవడంతో అప్పుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు గ్రామాలను సందర్శించి పంటనష్టాన్ని అంచనా వేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట సీఐటీయూ నాయకుడు జెర్రిపోతుల ధనుంజయ్, రైతు సంఘం మండలాధ్యక్ష, కార్యదర్శులు కొత్తపల్లి నరసింహ, ఈరటి వెంకటయ్య ఉన్నారు.

రేషన్ పంపిణీలో అలసత్వం వహిస్తే చర్యలు

● ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రఘునందన్

మర్రిగూడ, మార్చి 10 : రేషన్ బియ్యం పంపిణీలో డీలర్లు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని పౌరసరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రఘునందన్ హెచ్చరించారు. సోమవారం మండలంలోని పలు రేషన్ దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 5వ తేదీ లోపు గోదాము నుంచి బియ్యాన్ని తెప్పించుకోవాలని, స్టాక్‌బోర్డుపై వివరాలను నమోదు చేయాలని సూచించారు. సివిల్‌సప్లై ఆర్ఐ వెంకటేశ్వర్లు ఉన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న అధికారులు, ఫౌండేషన్ సభ్యులు

మర్రిగూడ, మార్చి 10 : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల విద్యాశాఖ, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ ప్రతిష్ఠాన్ యూనివర్సల్ లెర్నర్స్ రిసోర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మహిళా ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జీసీ మునయ్య, ఎంఈఓ బిట్టు శ్రీనివాస్, ఎంపీఓ రవికుమార్, ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్, రాధిక, యూఎల్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఉదావత్ లచ్చిరాం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పన్నులు సకాలంలో చెల్లించాలి : మున్సిపల్ కమిషనర్

హాలియా, మార్చి 10 : హాలియా మున్సిపాలిటీ ప్రజలు తమ ఆస్తి పన్ను, నల్లా బిల్లులు సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. పన్నుల వసూలుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పన్నులు, బిల్లులు చెల్లించకుంటే వారి ఆస్తిని జప్తు చేస్తామని, నల్లా కనెక్షన్ తొలగిస్తామని హెచ్చరించారు.

క్రీడలతో యువత మధ్య స్నేహభావం : ఎస్ఐ

మాల్, మార్చి 10: క్రీడలతో యువతలో స్నేహభావం పెంపొందుతుందని ఎస్ఐ బి.యాదయ్య అన్నారు. సోమవారం చింతపల్లి మండల కేంద్రంలోని అలూకా జైహింద్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం చింతపల్లి ప్రెస్‌క్